





మెదక్, ఏప్రిల్ 3 : నిరుపేద కుటుంబాలకు ఆకలికి అలమటించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ సన్న బియ్యం అందిస్తున్నాయి. అయితే ఈ బియ్యం కూడా పక్కదారి పడుతున్నాయి. ప్రతి నెలా 15 నుంచి 25వ తేదీ వరకు బియ్యాన్ని రైస్ మిల్లులకు కొందు డీలర్లు, అలాగే కొందరు బియ్యం వ్యాపారులు లబ్ధిదారుల వద్ద కొనుగోలు చేసి అక్రమార్జనకు పాల్పడుతున్నారు. అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తనిఖీలు లేకపోవడంతో అక్రమాలు ఎక్కువవుతు న్నాయి కొందరు రైస్ మిల్లర్ల యజమానులే కొందరు డీలర్లను అక్రమాలకు పాల్పడేలా ప్రొత్సహిస్తున్నారు. అయితే అక్రమంగా తరలించిన రేషన్‌బియ్యాన్ని ఎవరూ గుర్తించకుండా ముందుగానే మిల్లుల యజ మానులకు దళారులు చరవాణి ద్వారా సమాచారం ఇస్తారు. ఆటో, ఇతర వాహనాల్లో రేసన్‌బియ్యాన్ని గుర్తించకుండా ఇతర బ్యాగుల్లోకి మార్చి మిల్లులకు వెళ్లగానే అక్కడా ఎవ్వరూ గుర్తించకుండా బియ్యాన్ని ఆడించి సంచుల్లో మార్చి నిల్వ చేస్తున్నారు. ఈ బియ్యం గుట్టు చప్పుడు కాకుండా రైస్ మిల్లులకు తరలిస్తున్నట్లు సమాచారం.



# ప్రజా పంపిణీ బియ్యం పక్కదారి



- గుట్టుచప్పుడు కాకుండా తరలింపు
- మిల్లులపై కానరాని పర్యవేక్షణ

## ఐపీఎల్ పేరుతో మోసాలు

- బెట్టింగ్ ముఠాలపై కఠిన చర్యలు
- ఖేడ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి



నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 3: ఐపీఎల్ పేరుతో మోసాలు జరుగుతున్నాయని, అక్రమ బెట్టింగ్‌కు దూరంగా ఉండండి మీ భవిష్యత్తును కాపాడుకోండి అని నారాయణఖేడ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ..నేటి డిజిటల్ యుగంలో అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యవహారం రోజురోజుకూ విస్తరిస్తోంద న్నారు. క్రికెట్ మ్యాచ్‌లు, క్యాసినో గేమ్స్ పేరుతో యువతను ఆకర్షిస్తూ భారీగా డబ్బులు దోచుకుంటున్న ముఠాలు తమ పట్టు బిగుస్తున్నాయని సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో అనేక మంది యువకులు ఈ బెట్టింగ్ వ్యసనానికి గురవుతున్నారన్నారు. ఇటీవల పోలీసులు నిర్వహించిన దాడుల్లో పలు బెట్టింగ్ రాకెట్లు వెలుగులోకి వచ్చాయన్నారు. బెట్టింగ్ కారణంగా అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నాయని అప్పుల భారంతో కొందరు యువకులు తీవ్ర నిర్ణయాలకు కూడా వెళ్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అనుమానాస్పద యాప్‌లు మరియు లావాదేవీలపై అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

మిగతా 2లో...




4 లో..

## మార్పు దిశగా కాంగ్రెస్ ప్రజా పాలన

- ప్రజల భాగస్వామ్యంతో పాలనలో పారదర్శకత -గత పదిహేళ్లుగా గ్రామంలో కుంటుబడిన అభివృద్ధి
- మంత్రి సహకారంతో గ్రామానికి ప్రత్యేక నిధులు తెస్తాం:ప్రవీణ్ ముదిరాజ్
- అభివృద్ధికి సహకరించాలని గ్రామస్తులను కోరిన సర్పంచ్ సునీత మహిపాల్

# ఐపీఎల్ పేరుతో మోసాలు

**-- బెట్టింగ్ ముఠాలపై కఠిన చర్యలు**

**-- ఖేడ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి**

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 3:**

ఐపీఎల్ పేరుతో మోసాలు జరుగుతున్నాయని, అక్రమ బెట్టింగ్‌కు దూరంగా ఉండండి మీ భవిష్యత్తును కాపాడుకోండి అని నారాయణఖేడ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నేటి డిజిటల్ యుగంలో అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యవహారం రోజురోజుకూ విస్తరిస్తోందన్నారు.




క్రికెట్ మ్యాచ్‌లు, క్యాసినో గేమ్స్ పేరుతో యువతను ఆకర్షిస్తూ భారీగా డబ్బులు దోచుకుంటున్న ముఠాలు తమ పట్టు బిగుస్తున్నాయని సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో అనేక మంది యువకులు ఈ బెట్టింగ్ వ్యసనానికి గురవుతున్నారన్నారు. ఇటీవల పోలీసులు నిర్వహించిన దాడుల్లో పలు బెట్టింగ్ రాకెట్లు వెలుగులోకి వచ్చాయన్నారు. బెట్టింగ్ కారణంగా అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నాయని అప్పుల భారంతో కొందరు యువకులు తీవ్ర నిర్ణయాలకు కూడా వెళ్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అనుమానాస్పద యాప్‌లు మరియు లావాదేవీలపై అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఐపీఎల్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలు మరింత పెరిగాయన్నారు. క్రికెట్ మ్యాచ్‌లపై ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రూపాల్లో బెట్టింగ్ నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మొబైల్ యాప్‌లు, వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూప్‌ల ద్వారా యువతను ఆకర్షిస్తూ అక్రమ లావాదేవీలు జరుపుతున్న ముఠాలు యాక్టివ్‌గా ఉన్నాయని, బెట్టింగ్‌లో పాల్గొనే వారు, నిర్వహించే వారు ఇద్దరూ చట్టపరమైన నేరస్తులేనని హెచ్చరించారు. ఐపీఎల్ మ్యాచ్‌ల పేరుతో డబ్బులు పెట్టే వారు కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఎవరైనా బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

# తెల్లాపూర్ చెలికుంట చెరువులో భారీగా చేపల మృతి

**కలుషిత నీరే కారణమని స్థానికుల ఆందోళన**

**రామచంద్రపురం:ఏప్రిల్ 03, 2026:**

సంగారెడ్డి జిల్లా పరిధిలోని తెల్లాపూర్ మున్సిపాలిటీలో గల చెలికుంట చెరువు (చెలికుంటలకుంట) లో గత కొన్ని రోజులుగా భారీ సంఖ్యలో చేపలు మృత్యువాత పడుతున్నాయి. వేల సంఖ్యలో చేపలు చనిపోయి నీటిపై తేలుతుండటంతో స్థానికులు మరియు మత్స్యకారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.స్థానికులు మరియు తెల్లాపూర్ నెబర్‌హుడ్ అసోసియేషన్ (ఎవచీూ) ప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ విపత్తుకు ప్రధాన కారణాలు మురుగు నీరు నేరుగా చేరడం,సమీపంలోని లేబర్ క్యాంపులు మరియు నిర్మాణ ప్రాంతాల నుండి శుద్ధి చేయని మురుగు నీరు నేరుగా చెరువులోకి వదలడం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది.నీరు కలుషితం కావడంతో నీటిలో కరిగిన ఆక్సిజన్ స్థాయిలు పడిపోయి చేపలు ఊపిరాడక చనిపోతున్నాయని స్థానికులు అంటున్నారు.చెరువు నీరు రంగు మారిపోయి, పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన దుర్వాసన వస్తుండటంతో స్థానిక ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై స్థానికులు ఇప్పటికే ముఖ్యమంత్రికి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (ఎ‡ూజదీ) కి మరియు జిల్లా కలెక్టర్‌కు లేఖలు రాశారు. తక్షణమే స్పందించి మురుగు నీటి ప్రవాహాన్ని అరికట్టాలని, చెరువును పునరుద్ధరించాలని వారు కోరుతున్నారు.గతంలో కూడా చిట్కుల్ చెరువు మరియు మంజీరా నదిలో ఇలాంటి ఘటనే జరగగా, తాజాగా తెల్లాపూర్‌లో ఈ పరిస్థితి పునరావృతం కావడం పర్యావరణ ప్రేమికులను కలవరపెడుతోంది.

# కరివేపాకు మొక్క పెరగడం ఆగిందా.లేదా..నూతన వ్యవసాయ వ్యవసాయ పద్ధతులు పాటించాలి వద్దన్నా గుబురు గుబురుగా పెరుగుతుంది

**వ్యవసాయ అధికారుల సూచనలు సలహాల మేరకు అధిక కరివేపాకు పంటలను పండించాలి.**

**సేంద్రియ ఎరువుల తక్కువ మోదాదులో వాడాలి**





**కల్హే ర్. 3.ఏప్రిల్. ప్రజా జ్యోతి :**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కలహేరు మరియు నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నాగలిగిద్ద మనూర్ నిజాంపేట్. సిర్గాపూర్. కంగ్టి.. కల్హే ర్ తదితర మండలాల్లో అధిక మోతాదులో కూరగాయలు పండించే రైతులు రుచి కొరకు రుచి కొరకు వాడే వంటలలో ముఖ్యమైన కరివేపాకు పంటను పండిస్తున్నారు పంట యొక్క లాభనష్టాలపై కొంత దిగులుగా ఉన్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకు అధికారులు ఆదుకోవాలి అలాగే వ్యవసాయ అధికారులతో సరియైన అవగాహన కలిగించి పండించే విధానాలపై శిక్షణ ఇవ్వడం వలన పంటను అధిక మొత్తంలో పండించే అవకాశం ఉంటుంది దీనిపై ప్రభుత్వం ఒకసారి దృష్టి పెట్టగలదని రైతులు వేడుకుంటున్నారు వేసవికాలంలో కరివేపాకు నీటి కొరత వలన కొంచెం ఎండవేడికి వాడుముఖము చూపిస్తుంది దానిపైన నీటి ఎలా వాడాలి మరియు వాటి యొక్క లాభాలు పెంచి విధానంపై కొంతవరకు అవగాహన కల్పించడానికి వ్యాసంలో కొన్ని సూచనలు చేయడం జరుగుతుంది..కరివేపాకు మొక్కను ఇంట్లో పెంచుకోవడం అనేది రుచికరమైన వంటకాలకు తాజా ఆకులను అందించడమే కాకుండా.. తోటపని ఆనందాన్ని కూడా ఇస్తుంది. అయితే, ఈ మొక్కను గుబురుగా, ఆరోగ్యంగా పెంచడానికి సరైన జాగ్రత్తలు తీసుకోవడం అనర్సరీ నుంచి తెచ్చినప్పటి నుంచి మొక్కను ఎలా సంరక్షించుకోవాలి.. ఎలాంటి మట్టి మిశ్రమాన్ని ఉపయోగించాలి, ఎరువులు, తెగుళ్ల నియంత్రణ వంటి పూర్తి వివరాలను ఈ కథనంలో తెలుసుకుందాం.. వాస్తవానికి కరివేపాకులో విటమిన్‌-ూ, దీ, జ, జు, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్ వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఎన్నో ససమ్యలను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.. కూరలో కరివేపాకులు వేయడం వల్ల ఆహారం రుచి పెరగడంతోపాటు.. ఎన్నో పోషకాలను అందిస్తాయి. అలాంటి కరివేపాకు మొక్కను ఇంట్లో పెంచుకుంటే.. చాలా మంచిది..**కరివేపాకు మొక్కను ఎంచుకోవడం, నాటడం:**కరివేపాకు మొక్కను విత్తనాల ద్వారా లేదా కొమ్మల ద్వారా పెంచవచ్చు. నర్సరీ నుంచి మొక్కను తెచ్చినప్పుడు, దాన్ని వెంటనే పెద్ద కుండీలోకి మార్చకుండా 8 అంగుళాలు లేదా 10 అంగుళాల కుండీలో నాటడం మంచిది. కనీసం ఆరు నెలల వరకు అదే కుండీలో ఉంచాలి. తర్వాత 25 లీటర్ల బకెట్ లేదా వంద రూపాయల టబ్‌లోకి మార్చుకోవచ్చు. ఒకేసారి పెద్ద కుండీలో పెట్టడం వల్ల వేర్లు బాగా అభివృద్ధి చెంది మొక్క ఎదుగుదల తగ్గే అవకాశం ఉంది.**మట్టి మిశ్రమం:**మట్టి మిశ్రమం తయారీలో 40% సాధారణ మట్టి (ఎర్రమట్టి లేదా నల్లమట్టి), 40% వర్మికంపోస్ట్ లేదా పశువుల ఎరువు, మిగిలిన 20% ఇసుక, వేపపిండి, కోకోపీట్ కలిపి ఉపయోగించాలి. కుండీకి ఎక్కువ డ్రైనేజీ రంధ్రాలు ఉండేలా చూసుకోవాలి. ఇది అదనపునీరుబయటకుపోవడానికిసహాయపడుతుంది.**సూర్యరశ్మి, స్థానం:**కరివేపాకు మొక్కకు రోజుకు ఆరు నుంచి ఎనిమిది గంటల పూర్తి సూర్యరశ్మి అవసరం. ఇంట్లోని పెరట్లో సూర్యరశ్మి బాగా తగిలితేనే మొక్క ఆరోగ్యంగా, గుబురుగా పెరుగుతుంది. బాల్కనీలలో తక్కువ సూర్యరశ్మి లభించే ప్రదేశాలలో ఈ మొక్క పెరగడం కష్టం..**తెగుళ్ల నియంత్రణ:**వర్షాకాలం, చలికాలంలో కరివేపాకు మొక్క నిద్రాణ స్థితిలో ఉంటుంది. ఈ సమయంలో ఆకులపై పేనుబంక, నల్లటి మచ్చలు, ఆకులు ముడుచుకుపోవడం వంటి తెగుళ్లు ఎక్కువగా ఆశిస్తాయి. తెగుళ్లు రాకముందే జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఎండిపోయిన, పండిపోయిన లేదా నల్లటి మచ్చలు ఉన్న ఆకులను ఎప్పటికప్పుడు తొలగించాలి. వారానికి ఒకసారి వేప నూనెను పిచికారీ చేయాలి. వేసవిలో సాయంత్రం వేళల్లో, వర్షాకాలం, చలికాలంలో ఉదయం వేళల్లో పిచికారీ చేయాలి.**కత్తిరింపు (ప్రూనింగ్):**మొక్కను గుబురుగా పెంచడానికి ప్రూనింగ్ చాలా అవసరం. ఆరు నెలల తర్వాత పెద్ద కుండీలోకి మార్చినప్పటి నుంచి, మొక్క కొద్దిగా పెరిగిన వెంటనే చిగుర్లను పించ్ చేస్తూ ఉండాలి. పూత వస్తే ఎప్పటికప్పుడు తొలగించాలి. ఇలా చేయడం వల్ల పక్క నుంచి కొత్త కొమ్మలు వచ్చి మొక్క చాలా గ్రీన్ గా, బుషీగా తయారవుతుంది. వేసవి కాలం ప్రారంభానికి ముందు మొక్కకు హార్డ్ ప్రూనింగ్ చేయాలి. ప్రూనింగ్ చేసిన తర్వాత కొమ్మలు ఎండిపోకుండా ఉండటానికి కత్తిరించిన భాగాలపై సాఫ్ ఫంగిసైడ్ లేదా పసుపు అప్లై చేయాలి.**ఎరువులు, టాప్ సాయిల్ మార్పిడి:**ప్రతి సంవత్సరం రెండుసార్లు (వర్షాకాలం తర్వాత ఒకసారి, వేసవికి ముందు ఒకసారి) కుండీ పై భాగం నుండి రెండు అంగుళాల పాత మట్టిని తీసివేసి, కొత్త సాయిల్ మిశ్రమంతో (కంపోస్ట్, పశువుల ఎరువు) నింపాలి. ఇది మొక్కకు అవసరమైన పోషకాలను అందిస్తుంది. పావు కిలో పశువుల ఎరువు, వర్మికంపోస్ట్, వేపపిండిని మట్టితో కలిపి ఇవ్వాలి. వేపపిండిని సంవత్సరానికి 2-3 సార్లు ఇవ్వడం వల్ల రూట్ రాట్ వంటి సమస్యలు తగ్గుతాయి.**పుల్లటి మజ్జిగ:**కరివేపాకు మొక్కకు పుల్లటి మజ్జిగ ఒక ముఖ్యమైన ఎరువు. ఆవు పాలు పెరుగు లేదా సాధారణ పెరుగును మజ్జిగలా చిలికి మూడు రోజులు పులియబెట్టి, అందులో కొద్దిగా ఇంగువ కలిపి 15 రోజులకు ఒకసారి ఇవ్వాలి. ఇది యాంటీ ఫంగల్‌గా పనిచేస్తుంది, మట్టిలో సూక్ష్మజీవులను పెంచుతుంది, మట్టిని వదులుగా చేస్తుంది.**నీటిపారుదల:**కరివేపాకు మొక్కకు అతిగా నీరు పోయకూడదు. పైన మట్టి ఎండినట్లు కనిపించినా లోపల తేమ ఉండవచ్చు. మొక్క వాడిపోకుండా, అలాగే అతిగా నీరు పోయకుండా చూసుకోవాలి.ఈ చిట్కాలను పాటించడం ద్వారా మీ కరివేపాకు మొక్క ఆరోగ్యంగా, గుబురుగా పెరిగి, మీకు తాజా ఆకులను పుష్కలంగా అందిస్తుంది. నారాయణఖేడ్ పరిధిలోని అలీ ఖాన్ పల్లి తుర్కపల్లి శంషాద్దీన్పూర్. మహదేవ్ పల్లి. అరేడు. రేకల్ నమిలి మూడు గుంటలు తిరగపూర్ కొన్ని గిరిజన తండాల్లో విరివిగా కరివేపాకు సాగు చేయడం జరుగుతుంది ఇట్టి రైతులు దగ్గరలోని వ్యవసాయ అధికారులను సంప్రదించి తమకు అనుకూలంగా అయినా కరివేపాకు వంగడాలను మరియు వాటికి వచ్చే వ్యాధులు క్రిమి కీటకాలు సేంద్రియ ఎరువుల వాడే విధానం పై అవగాహన తో కరివేపాకు తోట లను సస్యశ్యామలంగా పెంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రత్యేక వీటికి తోడుగా స్థానిక బ్యాంక్ అధికారులు కరివేపాకు పండిస్తున్న రైతులకు సకాలంలో రైతు రుణాలు అందించాలని రైతులు కోరుచున్నారు బ్యాంకుల ద్వారా రైతులు రుణాలు తీసుకొని అధిక మొత్తంలో పంటలు పండించడానికి అనుకూలంగా ఉంటుందని రైతులు తెలుపుచున్నారు ప్రభుత్వం ఉన్నతాధికారులు కలుగజేసుకొని కరివేపాకు పండిస్తున్న రాష్ట్రంలోని జిల్లాలోని మండలాల్లో పండిస్తున్న రైతులకు సహాయ సహకారాలు అందించగలరని కోరుతున్నారు.



# ఎండల దాడి మొదలు అప్రమత్తతే ఆయుధం





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 03 :**
ఎండాకాలం ప్రారంభమయ్యింది. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్న ఈ సమయంలో ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, బయట పని చేసే వారు మరింత జాగ్రత్తగా ఉండాలి. **ఎండాకాలంలోపాటించాల్సినముఖ్యజాగ్రత్తలు:**ఎక్కువగా నీరు తాగాలి..రోజుకు కనీసం 3--4 లీటర్ల నీరు తాగడం మంచిది. దాహం లేకపోయినా తరచూ నీరు తాగాలి.నేరుగా ఎండలో తిరగకండి.ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు బయటకు వెళ్లడం తగ్గించాలి. అత్యవసరమైతే తలపై గుడ్డ లేదా టోపీ ఉపయోగించాలి.తేలికపాటి దుస్తులు ధరించండి..లైట్ కలర్, కాటన్ దుస్తులు వేసుకోవడం వల్ల శరీరానికి చల్లదనం ఉంటుంది.శీతల పానీయాలు తీసుకోండి..నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీరు వంటి సహజ పానీయాలు తీసుకోవడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది.జంక్ ఫుడ్ దూరంగా ఉంచండి..ఎండాకాలంలో బయట ఫాస్ట్ ఫుడ్ తినడం వల్ల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. ఇంటి వంటలు తీసుకోవడం చాలా మంచిది.సన్‌స్ట్రోక్ లక్షణాలు గుర్తించండి..తల తిరగడం, వాంతులు, అధిక జ్వరం, అలసట వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.పిల్లలు, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ..వారిని ఎక్కువగా ఎండలో బయటకు పంపకూడదు. నీరు, పానీయాలు సమయానికి ఇవ్వాలి.ఎండాకాలంలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దొడ్డి కొమరయ్య పాత్ర కీలకం - మంత్రి దామోదర రాజనర్సింహ

### దొడ్డి కొమరయ్య ఆశూల స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలి -- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్: ఏప్రిల్ 3:–** దొడ్డి కొమరయ్య త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. రైతుల హక్కుల కోసం, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన ధైర్యసాహసాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా శుక్రవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతిరెడ్డిపల్లిలోని దొడ్డి కొమరయ్య విగ్రహానికి మంత్రి, కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం దొడ్డి కొమరయ్య చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని, ఆయన స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్య వంటి మహనీయుల ఆశయాలను సాకారం చేయడం ద్వారానే సమాజంలో నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని




తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ ఉద్యమానికి నాంది పలికిన అమరవీరుడు,రైతాంగ గళంగా నిలిచిన గొప్ప నాయకుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. యువత ఆయన జీవితం నుంచి ప్రేరణ పొందుతూ సమాజానికి సేవ చేయాలని సూచించారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం అనే విలువలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు చింతా ప్రభాకర్, సంగారెడ్డి, ఇస్నాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లు కూన వనిత, సుమలత శ్రీకాంత్,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీశ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం మల్లయ్య, జనరల్ సెక్రటరీ తాటిపల్లి పాండు, బీసీ సంఘం యూత్ ప్రెసిడెంట్ రమేష్ కుమార్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 3:**
నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మండల బాచేపల్లి గ్రామంలో ప్రభుత్వ శనగల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, నాఫెడ్ సహకారంతో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతులు పండించిన ప్రతి గింజకూ ప్రభుత్వం మద్దతు ధర కల్పించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. శనగలకు క్వింటాలుకు రూ. 5,875 చొప్పున మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే తమ పంటను విక్రయించి లబ్ధి పొందాలని సూచించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని




అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య త్యాగం సమాజానికి మార్గదర్శకం

**వెల్దుర్తి -మాసాయిపేట్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 03:**
వెల్దుర్తి--మాసాయిపేట్ ఉమ్మడి మండలాల్లో దొడ్డి కొమరయ్య



జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమంలో ఆయన సేవలను స్మరించుకుంటూ పలువురు నాయకులు ప్రసంగించారు. యువతలో చైతన్యం నింపేలా దొడ్డి కొమరయ్య ఆశయాలు నేటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో యువకులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రూ. 21 కోట్లతో నూతన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

### -ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 3:**నారాయణఖేడ్ మండల



పరిధిలోని మూడు గుంటల్ వయా సంజీవన్‌రావుపేట్, కద్పల్, సిర్గాపూర్ నుంచి గౌడ్ గామ్ వరకు రహదారులు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో మంజూరైన రూ. 21 కోట్ల విలువైన నూతన రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గారితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారుల అనుసంధానం అత్యంత కీలకమని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడం ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ రోడ్డు పూర్తయిన తరువాత దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న రవాణా సమస్యలు పూర్తిగా తొలగిపోతాయని, ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు మరియు అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఈ రహదారి నిర్మాణం ద్వారా హైదరాబాద్ నుండి సిర్గాపూర్, కంగ్టి మండలాలకు వెళ్లే ప్రజలకు సులభమైన, వేగవంతమైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుందని తెలిపారు. గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రోడ్ల నిర్వహణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న గుంతలను సరిచేయకపోవడం వల్లే నేడు రోడ్లు దెబ్బతిన్నాయని, అప్పటి నిర్లక్ష్యమే ఈ పరిస్థితికి కారణమని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఆర్ ఉ బి శాఖ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య జయంతి నిర్వహించిన

### రామయ్య.సంఘం

**కల్హే ర్. 3.ఏప్రిల్. ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని మండల



కేంద్రమైన తెలంగాణ విప్లవకారుడు దొడ్డ కొమురయ్య జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.బీబీపేట్ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో నివాళులర్పించారు. అనంతరం సంఘం సభ్యులు మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనకు. గడిల దొరలైన దేశముక్.జాగిర్దారులు వ్యతిరేకంగా ప్రాణత్యాగం చేసిన దొడ్డి కొమురయ్య పోరాట పటిమను స్మరించుకున్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు దొడ్డి కొమురయ్య అనుసరించిన విధానాన్ని పాటించిన లక్షణాలను ఎదురు ఇచ్చి సాధించిన ప్రగతిని ప్రతి ఒక్కరూ విద్యాభినయం తో సాధించి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోగలరని వక్తలు పిలుపునిచ్చారు.

# మార్పు దిశగా కాంగ్రెస్ ప్రజా పాలన

**-ప్రజల భాగస్వామ్యంతో పాలనలో పారదర్శకత -గత పదిహేళ్లుగా గ్రామంలో కుంటుబడిన అభివృద్ధి**

**-మంత్రి సహకారంతో గ్రామానికి ప్రత్యేక నిధులు తెస్తాం:ప్రవీణ్ ముదిరాజ్**

**-అభివృద్ధికి సహకరించాలని గ్రామస్తులను కోరిన సర్పంచ్ సునీత మహిపాల్**





**అందోలు, ఏప్రిల్02, (ప్రజాజ్యోతి):**
పరిపాలనలో పారదర్శకత పాటిస్తూ మార్పు దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని సర్పంచ్ సునీత మహిపాల్ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం ఆందోల్ మండలం కన్సాన్ పల్లి గ్రామంలో సర్పంచ్ సునీత మహిపాల్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర గేయం ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామానికి ప్రత్యేక అధికారిగా నియమించబడిన ఎంఈఓ కృష్ణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. వివిధ విభాగాల లో జరిగిన పురోగతి, చేసే పనులను గురించి కార్యదర్శి నాగరాజు గ్రామసభలో చర్చించారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందినవారి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు వని శంకర్, తలారి యాదయ్య లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఇందిరమ్మ ఇంటి నిర్మాణం లో భాగంగా వివిధ దశల్లో ప్రభుత్వం నుండి తమకు అందిన సహాయం ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా డబ్బులు నేరుగా తమ ఖాతాలలో జమ కావడం జరిగిందన్నారు. ప్రభుత్వం చూపిన ఈ చొరవ హర్షించదగ్గ విషయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం అందిస్తున్న ఐదు లక్షల ఆర్థిక సాయం తమ ఇంటి నిర్మాణంలో ఎంతో ఉపయోగపడిందన్నారు. అనంతరం మరో లబ్ధిదారు మొరబోయిన మహేష్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పాలనలో తాను ఇంటి కరెంట్ బిల్లు రూ. 1000 నుండి 1300 వరకు చెల్లించేవాన్నని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జీరో బిల్లు రావడం సంతోషంగా ఉందని, ప్రస్తుతం తాను ప్రతి నెలా కరెంటు బిల్లు కట్టడం లేదని 1000 నుండి 1200 రూపాయలు మిగులుతున్నాయని అన్నారు. అదేవిధంగా గ్యాస్ సబ్సిడీ కొంతమందికి రావడం లేదని అంటున్నారు. అయితే గ్యాస్ ఏజెన్సీల వద్ద గ్యాస్ వినియోగదారులు ఈ-కేవైసీ తప్పనిసరి చేయించుకొని, సంబంధిత కార్యాలయంలో అప్లై చేసుకోవడం ద్వారా గ్యాస్ సబ్సిడీ వస్తుందన్నారు. స్వయంగా తనకు సంవత్సరంలో 3 నుండి 4 సార్లు గ్యాస్ సబ్సిడీ అందుతుందని తెలిపారు. పరిమితికి మించి గ్యాస్ వాడుతున్న వారికి సబ్సిడీ రావడం లేదన్నారు. **మంత్రి సహకారంతో గ్రామానికి ప్రత్యేక నిధులు తెస్తాం: ప్రవీణ్ ముదిరాజ్** :మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో మన గ్రామానికి ప్రత్యేక నిధులు తీసుకువస్తామని అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. గ్రామస్తులు అభివృద్ధి పనులకు సహకరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నదని అన్నారు. గత ప్రభుత్వం చేయనటువంటి ఎన్నో విప్లవాత్మకమైన పనులు ఈ ప్రభుత్వంలో జరుగుతున్నాయన్నారు. ఉచిత కరెంటు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి చారిత్రాత్మక పనులతో సామాన్య ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. తాను ఇంత పెద్ద స్థాయిలో గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం చూడలేదని గతంలో తూతూ మంత్రంగా గ్రామసభలు జరిగేవి అన్నారు. అందుకు పూర్తి భిన్నంగా పాలనలో పారదర్శకత పాటించాలనే ఉద్దేశంతో గ్రామస్తులు అందరూ పాల్గొనే విధంగా గ్రామసభ జరగడాన్ని గ్రామస్తులు స్వాగతించాలన్నారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏవైనా ఉంటే ఆయా వార్డు మెంబర్ల ద్వారా కానీ లేదా నేరుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి, సర్పంచ్ లను కలిసి తమ సమస్యలు తెలియజేయాలని కోరారు. పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజల అవసరాలకు, అభివృద్ధికి అనుగుణంగా తప్పకుండా సమస్య పరిష్కారం దిశగా తమ ప్రయత్నం కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సునీత మహిపాల్, స్పెషల్ ఆఫీసర్ కృష్ణ, కార్యదర్శి నాగరాజు, ఉప సర్పంచ్ పెంటయ్య, వార్డు మెంబర్లు, మంచి ఎంపిటిసి బాలయ్య, వివిధ విభాగాల అధిపతులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు పునఃసమీక్ష చేయాలి

**-తక్షణమే ఫీజుల విడుదల కోసం ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలి**

**-విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదు**

**-ప్రభుత్వ తప్పిదాన్ని విద్యార్థులపై రుద్దడం హేయమైన చర్య**

**-రాష్ట్ర ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు ఎర్రొల్ల మహేష్**

**అందోలు, ఏప్రిల్03, (ప్రజాజ్యోతి):**ఫీజు బకాయిల విషయంలో




హైకోర్టు తీర్పు పునః సమీక్షించాలని రాష్ట్ర ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు. ప్రైవేట్ కళాశాలలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను చెల్లించకపోవడంతో హైకోర్టు నేరుగా విద్యార్థుల నుండి విద్యాసంస్థలు వసూలు చేసుకునే వెసులుబాటును కల్పించిన సందర్భంగా రాష్ట్ర ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు ఎర్రోళ్ల మహేష్ ప్రజా జ్యోతితో విద్యార్థు మాట్లాడుతూ.. ప్రభుత్వ నాంచుడు ధోరణితో విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లితుందన్నారు. ప్రైవేటు యాజమాన్యాలు గతంలో ప్రభుత్వ హామీలతోనే విద్యార్థులను చేర్చుకున్నారని, కానీ ఇప్పుడు ప్రభుత్వం బకాయిలు చెల్లించడంలో ఆలస్యం చేస్తున్న కారణాన్ని సాకుగా చెప్పి విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయాలనే ఆలోచన సరైనది కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఫీజు బకాయిలపై ఇచ్చిన తీర్పులో విద్యార్థుల నుండి వసూళు చేసుకోని ప్రభుత్వం ఇచ్చిన తర్వాత తిరిగి విద్యార్థులకు చెల్లించాలని చెప్పడం దారుణం అన్నారు. ఇది విద్యార్థుల చదువుల అభివృద్ధికి గొడలిపెట్టని, హైకోర్టు తీర్పును పునఃసమీక్ష చేయాలని ఎస్ఎఫ్ఐ అన్నారు. ప్రైవేటు కళాశాలలు ప్రభుత్వం ప్రకటించిన ఫీజు పథకం అమలు చేస్తామనే అంగీకారాన్ని తెలిపి గతంలో విద్యార్థులను చేర్చుకున్నారని అలాంటిది ఇప్పుడు ప్రైవేటు యాజమాన్యాల బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయవలసింది పోయి విద్యార్థుల నుండి వసూళ్లు చేసుకోండి అనే తీర్పు వెలువరించడం సరైనది కాదు అన్నారు. అణగారిన వర్గాలు ఇప్పుడిప్పుడే ఉన్నత విద్యలోకి వస్తున్నారు. ప్రధానంగా ఈ ఫీజులు పొందే వారు పేద విద్యార్థులు మాత్రమే ఉంటారు. రాష్ట్రంలో 14 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనారిటీ విద్యార్థులలే ఈ పథకం కింద లబ్ది పొందుతున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రైవేటు యాజమాన్యాలు ఫీజుల బకాయిలు రావడం లేదని పేద విద్యార్థుల సర్టిఫికేట్స్ ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నారని, దీని వల్ల గతంలో విద్యార్థులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని వాపోయారు. ఈ తీర్పు వల్ల అణగారిన వర్గాల విద్యార్థులు మరింత వేధింపులు గురి అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలో పెండింగ్ ఉన్న ఫీజు రీయంబర్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని,హైకోర్టు తీర్పును పునఃసమీక్ష చేయాలని, ప్రభుత్వానికి తక్షణమే ఫీజుల విడుదల కోసం ఆదేశాలు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందన్నారు.

# రికార్డ్ స్థాయిలో తై బజార్ వేలంపాట

**- వేలంపాట ద్వారా వచ్చిన నిధుల గ్రామ అభివృద్ధికి దోహదపడతాయి**

**- మార్కెట్ ప్రాంతంలో మౌలిక వసతులు కల్పిస్తాం - గ్రామ సర్పంచ్ ఓగ్గు సాయి కిరణ్**

**అందోలు, ఏప్రిల్03, (ప్రజాజ్యోతి):**
అందోలు మండలం నేరడిగుంట గ్రామపంచాయతీ పరిధిలో తై బజార్ వేలం పాట రికార్డ్ స్థాయిలో జరిగింది. ఈ వేలం పాటకు బిడ్డర్ల నుండి విశేష స్పందన వచ్చింది. ఇటీవల కాలంలో నేరడి గుంట ఎక్స్ రోడ్డు వద్ద ఏర్పాటు అయిన మార్కెట్ లో క్రయవిక్రయాలు జరిగే వివిధ మార్కెట్లకు సంబంధించిన వేలంపాట సర్పంచ్ సాయికిరణ్ అధ్యక్షతన పంచాయతీ పరిధిలో శుక్రవారం జరిగింది. పోటా పోటీగా కొనసాగిన వేలం పాటలో రూ. 4,60,000 లకు గొర్రెల మార్కెట్ ను సంగెం భాను ప్రసాద్ దక్కించుకున్నారు. కూరగాయల మార్కెట్ ను మిద్దెల గాలి రెడ్డి రూ. 3,36,000 దక్కించుకోగా. రూ. 16,000 లకు ఎద్దుల మార్కెట్ ను కోదండ దత్తు దక్కించుకున్నారు. వేలంపాట అనంతరం సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ మాట్లాడుతూ.. గ్రామ పరిధిలోని మార్కెట్ లో క్రయవిక్రయాలు జరిగే వివిధ మార్కెట్లకు సంబంధించిన వేలంపాటలో ఉత్సాహంగా పాల్గొని, వేలంపాట దక్కించుకున్న బిడ్డర్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రికార్డ్ స్థాయిలో వేలంపాట జరగడం సంతోషకరమన్నారు. ఈ వేలం పాట ద్వారా గ్రామ ఆదాయ వనరు పెరిగిందని, దీని ద్వారా వచ్చే ఆదాయం గ్రామ అభివృద్ధి పనులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మార్కెట్ జరుగుతున్న ప్రాంతంలో మౌలిక వసతుల ఏర్పాటు చేస్తామన్నారు. భవిష్యత్తులో



ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. జోగిపేటకు ప్రత్యామ్నాయంగా ఈ ప్రాంతం ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేలంపాటలో మార్కెట్లను దక్కించుకున్న భాను ప్రసాద్, గాలి రెడ్డి, దత్తు లను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడనా ఈశ్వర్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.